ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -33 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 20 మే 2026

## మళ్లీ పెట్రోల్, డీజిల్ బాదుడు

**లీటరుకు 90పైసలు పెంపు**



**న్యూఢిల్లీ : మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు మంగళవారం మరోసారి పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా అన్ని వేరియంట్లకూ లీటరుకు 90పైసలు చొప్పున పెంచారు. నాలుగేండ్ల విరామం తర్వాత ఈ నెల 15న లీటరుకు రూ.3 పెరిగినప్పటి నుంచి తాజా పెంపును కూడా కలుపుకుంటే మొత్తంగా రెండు ఇంధనాల రిటైల్ ధరలు రూ.3.90 చొప్పున పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నాడ పట్టించుకోకుండా ధరలను వరుసగా పెంచుకుం టూ పోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన నగరాలైన ఢిల్లీ,

మిగతా 2లో.

# బోటు మనదే.. వేటా మనదే.

## : మత్స్యకారులకు సీఎం చంద్రబాబు భరోసా

**మత్స్యకారుల సేవలో పథకం కింద 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్లు విడుదల**

**ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక చేయూత**

**60 శాతం సబ్సిడీతో 200 మెకనైజ్డ్ బోట్లు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు హామీ**

**తీరం మనది, బోటు మనదే, వేటా మనదే అంటూ మత్స్యకారులకు భరోసా**

**జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణంతో ఆర్థిక బలోపేతం చేస్తామన్న ముఖ్యమంత్రి**




**నెల్లూరు ,కావలి**
మత్స్యకారుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంటలో నేడు జరిగిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేట నిషేధ భృతి కింద రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ. 20 వేల చొప్పున, మొత్తం రూ. 262 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "సముద్రంలో చేపల వేట అంటే ప్రాణాలతో చెలగాటమాడటమే. రోజుల తరబడి సముద్రంలోనే ఉండి జీవనోపాధి పొందుతున్న

మిగతా 2లో.



## వీధికుక్కలను తరలించాల్సిందే



### ఉపసంహరణకు సుప్రీంకోర్టు నో

**విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రాంగణాల నుంచి కుక్కలను తరలించాల్సిందే**

**గతంలో ఇచ్చిన ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలంటూ రాష్ట్రాలకు ఆదేశం**

**న్యూఢిల్లీ మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్కలను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. కుక్కల దాడుల తీవ్రతను, ముఖ్యంగా పసిపిల్లలపై జరుగుతున్న దాడులను ఏమాత్రం విస్మరించలేమని తెలిపింది. వీటి ముప్పు లేకుండా జీవించే హక్కు పౌరులకు ఉందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల తొలగింపునకు సంబంధించి 2025 నవంబర్‌లో తాము జారీ చేసిన ఆదేశాలను సవరించబోమని స్పష్టం చేసింది. జంతు హక్కుల కార్యకర్తలు దాఖలు పిటిషన్లు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ

మిగతా 2లో.

## అదానీ రక్షణకే నార్వేకు మోదీ

రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు



2లో.

## నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్



**థానే :మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
దేశవ్యాప్తంగా బుధవారం మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఎఐఒసిడి) పిలుపు మేరకు 20న బంద్ పాటించనున్నట్లు పేర్కొన్నాయి. సుమారు 15 లక్షలకు పైగా కెమిస్టులు, డ్రగ్గిస్టులు ఈ బంద్ లో పాల్గొననున్నారు. ఆన్ లైన్ లో మందుల విక్రయాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని, నకిలీ మందుల అమ్మకాలను నివారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నట్లు


మిగతా 2లో.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ కొత్త హెల్త్ స్కీమ్

**మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు**

**అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ**

**కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను సమర్పించాలి**



2లో.

## ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం

**నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేశామన్న సత్యకుమార్**

**785 ప్రైవేట్ ఆసుపత్రులకు నిధులు అందాయని విడుదల**

**ఇప్పటి వరకు మొత్తం రూ. 5,556 కోట్లు విడుదల చేశామని వెల్లడి**

**అమరావతి మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవల బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం ప్రభుత్వం రూ. 919.13 కోట్లను విడుదల చేసినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో భాగంగా ఈ నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన వివరించారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్



మిగతా 2లో.

## ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

**రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం**

**హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు**

**మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారుల అంచనా**

**కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు**



2లో.



2లో.

## 2.69 కోట్లతో బీసీలు టాప్!

**గత ప్రభుత్వ హయాంలో జరిగిన కులగణన నివేదిక వెల్లడి**

**ఏపీ జనాభాలో 50.59 శాతంతో బీసీలదే ఆధిపత్యం**

**రాష్ట్ర మొత్తం జనాభా 5.31 కోట్లు.. పురుషుల కంటే మహిళలే ఎక్కువ -ఎస్సీలు 18.31%, ఓసీలు 23.53 శాతం, ఎస్టీలు 5.86 శాతంగా నమోదు**

**శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 80.83 శాతం బీసీ జనాభా**

## స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం

**- రోడ్ల పురోగతి తెలిసేలా ప్రత్యేక డ్యాష్ బోర్డు**

**- స్వమిత్వ కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే శాఖలతో సమన్వయం అవసరం**

**- పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**

**అమరావతి మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
స్థానిక సంస్థలు చేసే అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ప్రజలకు తెలియాలి. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక పబ్లిక్ డాష్ బోర్డును తయారు చేయండి. దీనిలో రాష్ట్రంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, సంబంధిత అభివృద్ధి పనులు, అలాగే రోడ్ల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు ప్రతి ఒక్కరికి కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు.
పంచాయతీరాజ్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా



మిగతా 2లో.

# బోటు మనదే.. వేటా మనదే.

మొదటిపేజీ తరువాయి

మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు ఉండే వేట నిషేధ సమయంలో వారి కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆర్థిక చేయూత అందిస్తున్నాం. గతంలో రూ.10 వేలుగా ఉన్న సాయాన్ని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 వేలకు పెంచాం“ అని తెలిపారు. వరుసగా రెండో ఏడాది కూడా ఈ పథకం ద్వారా సాయం అందిస్తున్నామని, రెండేళ్లలో మొత్తం రూ.505 కోట్లను మత్స్యకారులకు అందించామని గుర్తుచేశారు.

**మత్స్యకారులకు వరాల జల్లు**

ఈ సభలో ముఖ్యమంత్రి మత్స్యకారుల కోసం పలు కీలక హామీలు ప్రకటించారు. 60 శాతం సబ్సిడీపై 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన మొత్తాన్ని సులభ వాయిదాల్లో రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. “తీరం మనది, బోటు మనదే, వేటా మనదే. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన తీరప్రాంతంలోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదు. మత్స్యకారుల



హక్కులను కాపాడటానికి నిఘా పెంచుతాం“ అని చంద్రబాబు చెప్పారు.

రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి రూ. 3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రూ. 288 కోట్లతో చేపడుతున్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఆర్థికంగా బలపడుతుందని, దీనిపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. నెల్లూరు జిల్లాలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, రూ.6.19 కోట్లతో నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీత పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**అదనపు ఆదాయం.. సాంకేతికతపై దృష్టి**

చేపల వేటతో పాటు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందాలని మత్స్యకారులకు సీఎం సూచించారు. “సీవీడ్ (సముద్రపు నాచు) సాగు ద్వారా మత్స్యకార మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం. దీనికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. మత్స్యకారులు పండించే చేపలకు మంచి ధర వచ్చేలా నేనే మార్కెటింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తా“ అని భరోసా ఇచ్చారు. మత్స్యకారుల రక్షణ కోసం సముద్రంలో 4,550 ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేశామని వివరించారు.

గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో విధ్వంసానికి గురైందని, దానిని సరిచేయడానికే 23 నెలల సమయం పట్టిందని చంద్రబాబు విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వానికి తమ మద్దతు తెలిపారు. కృష్ణానదిలో బోట్లతో భారీ ర్యాలీ నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం

మొదటిపేజీ తరువాయి

ఆన్ లైన్ విధానంతో పారదర్శకంగా పన్నులు వసూళ్లు చేసిందని చెప్పారు. పంచాయతీలు ఆదాయ వనరులు మరింత పెంచుకొని ముందుకు సాగాలని, ఇదే రీతిలో సమష్టి కృషిని కొనసాగించి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ప్రగతిపై చర్చించారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “శాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటులో భాగంగా తీసుకొచ్చిన స్వచ్ఛరథాల విధానం మంచి ఫలితాలను ఇస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు రథాల వద్దకు వచ్చి పొడి వ్యర్థాలను ఇచ్చి, నిత్యావసరాలను తీసుకెళ్లడం బాగుంది. దీన్ని ప్రతి నియోజకవర్గంలోనూ అమలు చేస్తున్నాం. ఈ విధానాన్ని మరింత విస్తరించేలా ఆలోచన చేయండి. దీంతోపాటు గ్రీన్ షాప్ పేరుతో తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చిన విధానాన్ని మరింత విస్తరించి, రాష్ట్రమంతటా అమలు చేయాలి. స్వచ్ఛరథాల ద్వారా ఏప్రిల్ నెలలో 18.86 లక్షల కేజీల చెత్తను సేకరించాం. ఆ వ్యర్థాల విలువ రూ. 3 కోట్ల వరకు ఉంటుంది. గ్రీన్ షాపులను ఇదే స్ఫూర్తితో ప్రజలకు దగ్గర చేయాలి. పొడి వ్యర్థాలను గ్రీన్ షాపుల్లో ఇస్తే, ప్రజలు నిత్యావసరాలను తీసుకెళ్లొచ్చని విస్తృత ప్రచారం కల్పించండి. తద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచండి

c రోడ్లు పూర్తి చేయడానికి నిర్దుష్ట సమయం

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులు నిర్దుష్ట సమయంలో నాణ్యతతో పూర్తయ్యేలా చూడండి. రోడ్ల నిర్మాణం, పనుల పురోగతి ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి. రోడ్ల నిర్మాణ పనులను అధికారులు బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి పని మొదలుపెట్టే ముందు కచ్చితంగా ఎప్పటిలోగా పూర్తి చేస్తామనేది సమయం పెట్టుకోండి. ప్రజల వినతుల ద్వారా వచ్చే ప్రతి రోడ్డు పని చక్కగా జరగాలి. ప్రజలకు శాఖ తరఫు నుంచి పూర్తి జవాబుదారీ తనం కనిపించాలి. రోడ్ల విషయంలో నాణ్యతకు పెద్దపీట వేయాలి. నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలనలు ఉంటేనే రోడ్ల పరిస్థితి అర్థం అవుతుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి” అని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీ శ్రీ బాలునాయక్ పాల్గొన్నారు.

# వీధికుక్కలను తరలించాల్సిందే

మొదటిపేజీ తరువాయి

అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. అలాగే తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది.

‘బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కల సంచారం తీవ్ర ఆందోళనకరంగా మారింది. గౌరవప్రదమైన జీవన హక్కు అంటే కుక్కల దాడుల భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే హక్కు కూడా. ఈ విషయంలో రాష్ట్రాలు కేవలం ప్రేక్షకుల్లా ఉండలేవు. దేశవ్యాప్తంగా పిల్లలు, వృద్ధులు, విదేశీ పర్యాటకులు కూడా వీధి కుక్కల దాడులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు తమ శారీరక శక్తి లేదా అదృష్టం మీద ఆధారపడి బతకాల్సిన సమాజాన్ని రాజ్యాంగం ఊహించలేదు. వీధి కుక్కల జనాభాను అరికట్టేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలి’ అని ధర్మాసనం పేర్కొంది.

**ప్రతి జిల్లాలో (జంతు జనన నియంత్రణ కేంద్రం**

భారత జంతు సంక్షేమ బోర్డు(ఏడబ్ల్యూ బీఐ) ఫ్రేమ్ వర్క్ నిబంధనలను కచ్చితంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తిస్థాయి జంతు జనన నియంత్రణ (ఏబీసీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రాల జనసాంద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే మరిన్ని ఏబీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా కోర్టు సూచించింది. అంతేకాకుండా జాతీయ రహదారులపై సంచరించే పశువుల సమస్యను కాలపరిమితిలో పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సమస్యపై పర్యవేక్షణ, సమన్వయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. వీధి పశువులను నియంత్రించేందుకు పనికిరాని పాత రవాణా వాహనాలను వినియోగించాలని ధర్మాసనం ఆదేశించింది.

**హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు**

వీధి కుక్కల నిర్వహణ సమస్యను ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న సంబంధిత హైకోర్టులు పర్యవేక్షించాలని ఆదేశించింది. ఈ విషయంలో తమ ఆదేశాలను అమలు జరిగేలా చూసేందుకు అన్ని హైకోర్టులు సుమోటోగా విచారణ చేపట్టాలని పేర్కొంది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఆగస్టు 7లోపు తమ పరిధిలోని హైకోర్టులకు అమలు నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విధంగా నివేదిక సమర్పించాలని పేర్కొంది. దేశంలోని హైకోర్టులు నవంబర్ 17లోపు సమగ్ర అమలు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. గతేడాది నవంబర్ 7న వీధి కుక్కల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టింది. అప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, క్రీడా ప్రాంగణాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తొలగించాలని ఆదేశించింది. పట్టుకున్న వీధి కుక్కలను మళ్లీ అదే ప్రాంతంలో వదలకూడదని కూడా స్పష్టం చేసింది. స్థానిక సంస్థలు వీధి కుక్కలను పట్టుకుని టీకాలు, శస్త్రచికిత్సలు చేసిన అనంతరం గుర్తించిన ఆశ్రయ కేంద్రాలకు తరలించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల బెడదను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఆదేశాలకు దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.


# 2.69 కోట్లతో బీసీలు టాప్!

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన కులగణన నివేదిక వెల్లడి

**అమరావతి మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఏపీలో గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన కులగణన నివేదిక తాజాగా బయటకు వచ్చింది. 2024 ఎన్నికలకు ముందు చేపట్టిన ఈ సర్వే వివరాలను అప్పటి ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయలేదు. అయితే, ప్రస్తుతం బయటకు వచ్చిన ఈ గణాంకాల ప్రకారం రాష్ట్ర జనాభాలో సగానికి పైగా, అంటే 50.59 శాతం వెనుకబడిన తరగతుల (బీసీ) వారే ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇది రాష్ట్ర సామాజిక, రాజకీయ సమీకరణాల్లో అత్యంత కీలకమైన అంశంగా మారింది.

నివేదిక ప్రకారం ఏపీ మొత్తం జనాభా 5,31,39,056 మంది కాగా, ఇందులో పురుషులు 2,63,60,353 మంది, మహిళలు 2,65,56,816 మంది ఉన్నారు. అంటే, పురుషుల కంటే మహిళలు 1.96 లక్షల మంది అధికంగా ఉన్నారు. మొత్తం జనాభాలో బీసీలు 2.69 కోట్లతో మొదటి స్థానంలో నిలవగా, 1.25 కోట్ల జనాభాతో అగ్రవర్ణాలు (ఓసీలు) 23.53 శాతంతో రెండో స్థానంలో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు) 97.32 లక్షల మంది (18.31 శాతం), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) 31.16 లక్షల మంది (5.86 శాతం) ఉన్నారు. తమ కులాన్ని వెల్లడించని




వారు 8.75 లక్షల మంది (1.64 శాతం) ఉన్నట్లు సర్వేలో తేలింది.

**జిల్లాలవారీగా బీసీల ప్రాబల్యం**

రాష్ట్రంలో 138 బీసీ కులాలు ఉండగా, శాతం పరంగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 80.83 శాతం బీసీలు (19.29 లక్షలు) నివసిస్తున్నారు. ఆ తర్వాత విజయనగరం (76.55 శాతం), అనకాపల్లి (72.73 శాతం) జిల్లాలు ఉన్నాయి. జనాభా సంఖ్య పరంగా చూసినా శ్రీకాకుళం (19.29 లక్షలు) అగ్రస్థానంలో ఉండగా, కర్నూలు (18.85 లక్షలు), విశాఖపట్నం (15.48 లక్షలు) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేవలం 3.26 శాతం బీసీలు ఉన్నారు.

**ఎస్సీ, ఎస్టీ, ఓసీల గణాంకాలు**

ఎస్సీ జనాభా శాతం పరంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 27.66 శాతంతో ముందుండగా, సంఖ్యాపరంగా తిరుపతి జిల్లాలో అత్యధికంగా 5.61 లక్షల మంది ఎస్సీలు ఉన్నారు. గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎస్టీ జనాభా 94.40 శాతంగా నమోదైంది. సంఖ్యాపరంగా కూడా ఇదే జిల్లాలో అత్యధికంగా 6.60 లక్షల మంది ఎస్టీలు ఉన్నారు. అత్యల్పంగా పశ్చిమ గోదావరి జిల్లాలో కేవలం 0.94 శాతం ఎస్టీలు ఉన్నారు. ఇక ఓసీల జనాభా సంఖ్యాపరంగా కడప జిల్లాలో అత్యధికంగా 7.80 లక్షల మంది ఉండగా, తూర్పుగోదావరి (7.61 లక్షలు), కాకినాడ (7.58 లక్షలు) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 5,743 మంది ఓసీలు మాత్రమే ఉన్నారు. గత ప్రభుత్వం ఈ గణాంకాలను అధికారికంగా విడుదల చేయనప్పటికీ, ప్రస్తుతం బయటకు వచ్చిన ఈ వివరాలు రాష్ట్ర సామాజిక, రాజకీయ రంగాల్లో విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిన నేపథ్యంలో ఈ గణాంకాలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

# ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం

మొదటిపేజీ తరువాయి

సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 785 ప్రైవేట్ ఆసుపత్రులకు ఈ నిధులు అందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రైవేట్ ఆసుపత్రులకు మొత్తం రూ. 5,556 కోట్లను చెల్లించామని, బకాయిల చెల్లింపుల హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన నివేదికను ట్రస్టు సీఈఓ చక్రధరబాబు మంత్రికి అందజేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ కొత్త హెల్త్ స్కీమ్

## మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా “ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్“ ఏర్పాటు

**హైదరాబాద్‌మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా “ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్“ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్‌ఎంఐఎస్–హెచ్‌ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మళ్లీ పెట్రోల్, డీజిల్ బాదుడు

మొదటిపేజీ తరువాయి

ముంబయి, చెన్నైలతో పోల్చుకుంటే కోల్‌కతాలో వీటి ధరలు బాగా పెరిగాయి. కోల్‌కతాలో పెట్రోల్ 96పైసలు పెరిగి లీటరు రూ.109.70కి చేరుకుంది. డీజిల్ 94పైసలు పెరిగి లీటరు రూ.96.07కి చేరింది. తాజా పెంపుతో ఢిల్లీలో ప్రస్తుతం లీటరు పెట్రోల్ ధర రూ.98.64గా వుండగా, డీజిల్ 91పైసలు పెరిగి లీటరు రూ.91.58కి చేరుకుంది. ముంబయిలో 91పైసలు పెరిగి లీటరు పెట్రోల్ రూ.107.59కి చేరుకోగా, డీజిల్ 94పైసలు పెరిగి రూ.94.08కి చేరింది. చెన్నైలో వరుసగా పెట్రో, డీజిల్ ధరలు లీటరుకు రూ.104.49, రూ.96.11గా వున్నాయి. ఈ నగరంలో పెట్రోల్ లీటరుకు 82పైసలే పెరగగా, డీజిల్ 86పైసలు పెరిగింది. ఇంక ఇతర మెట్రో నగరాల్లో దాదాపుగా 90పైసలే పెరిగింది.

సామాన్యులను దోచుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. “నేపథ్యాన్ని సిద్ధం చేసుకుని, పొదుపు గురించి బోధిస్తూ, తమ వైఫల్యాల భారాన్ని మాత్రం ప్రజలపైకి తోసేసున్నారు ఈ ప్రయత్నం పూర్తి స్థాయిలో సాగుతోంది.”అని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాన్యుడిని దోచుకోవడం, అదానీని కాపాడడం ఇదే మోడీజీ లోపభూయిష్టమైన నమూనా అని ఆయన విమర్శించారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాల్సి వుందని అన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

మొదటిపేజీ తరువాయి

ప్రకటించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఆన్ లైన్ లో మందుల విక్రయాలకు కేంద్రం అనుమతించిం దని, ఏళ్లు గడిచినా నోటిఫికేషన్ ను వెనక్కు తీసుకోలేదని ఎఐఒసిడి అధ్యక్షుడు జగన్నాథ్ షిండే తెలిపారు. థానేలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ కంపెనీలు కేంద్రం ఇచ్చిన సడలింపులను దుర్వినియోగం చేస్తూ, 20 నుంచి 50 శాతం వరకు డిస్కౌంట్లు ఇవ్వడంతో అనైతిక పోటీ నెలకొందని అన్నారు. ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ విక్రయాల కారణంగా నకిలీ మందులు, యాంటి బయాటిక్స్, ప్రిస్కిప్షన్ లేని మందులు చెలామణి లోకి వచ్చాయని, ఇది ప్రజారోగ్యానికి, ముఖ్యంగా యువతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయని తెలిపారు.

# అదానీ రక్షణకే నార్వేకు మోదీ..

## రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు

**న్యూఢిల్లీ, మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** అదానీ వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా ప్రధాని మోదీ నార్వే పర్యటన చేపట్టారని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఈ సంక్షోభ సమయంలో దేశ ప్రజలను వారి మానాన వారిని వదిలేసి, అదానీ కోసం ఈ పర్యటన చేశారన్నారు. నార్వే పాలకులను కలిసి ఆయన ‘అదానీకి సాయం చేయండి..అంబానీకి చేయూతను ఇవ్వండి’ అని అభ్యర్థించారని ఆరోపించారు. “నార్వేకు చెందిన సావరీన్ వెల్త్ ఫండ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో అదానీ గ్రీన్ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టింది. అక్కడ చిక్కుల్లో పడ్డ అదానీని రక్షించడం కోసం మోదీ రంగంలోకి దిగారు. దీనికోసం 43 ఏళ్ల స్వాతంత్ర భారత చరిత్రలో నార్వేను సందర్శించిన తొలి ప్రధాని హోదాలో మోదీ చారిత్రక పర్యటన జరిపారు. బ్లాక్ లిస్టు నుంచి అదానీ సంస్థను తప్పించాలని ఈ సందర్భంగా నార్వేను అభ్యర్థించారు” అని రాహుల్ ‘ఎక్స్’ ఖాతాలో విమర్శించారు. ‘మరి మీ వ్యక్తిగత అభ్యర్థనను నార్వే ప్రభుత్వం మన్నించిందా మోదీజీ’ అని ప్రశ్నించారు. తన ఖాతాకు పత్రికల్లో వచ్చిన వార్తల ఫొటోను జతచేశారు. ఈ వార్తా కథనాలను అనుసరించి, నార్వేకు చెందిన సావరీన్ వెల్త్ ఫండ్ అనేది ప్రభుత్వ బీమా నొధి సంస్థ. మిగులు చమురు, గ్యాస్ రెవెన్యూలను నార్వే భావితరాల కోసం పరిరక్షించడం లక్ష్యంగా ఈ సంస్థ 1990ల నుంచి పనిచేస్తోంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా 1.2 ట్రిలియన్ డాలర్ల నిధిని ఈ సంస్థ కలిగి ఉంది. ఆర్థిక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో చమురు వ్యాపారం చేసే అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)ను ఆ సంస్థ తన పోర్టుఫోలియా నుంచి గత ఫిబ్రవరి 27న తొలగించింది. అంటే ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టింది. నార్వే సెంట్రల్ బ్యాంక్ అయిన నాగ్రేస్ బ్యాంక్‌తో లావాదేవీల విషయంలో అదానీ గ్రీన్‌పై పలు ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది.

# ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

## మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారుల అంచనా

**హైదరాబాద్‌మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు. ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పలు కీలకమైన ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదును లెక్కించి, బంగారు ఆభరణాలను సీల్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం కుమార్ ఆస్తుల విలువ మార్కెట్‌లో సుమారు రూ.100 కోట్ల వరకు ఉండవచ్చని అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో మూడు ఫ్లాట్లు, ఆరు ఓపెన్ ప్లాట్లు, నిజామాబాద్ జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్టు గుర్తించారు. దీంతో పాటు కొన్ని కార్లు కూడా ఆయన పేరు మీద ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఎస్.ఎల్. కుమార్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఈ ఆస్తుల వెనుక ఉన్న ఆదాయ వనరులపై లోతుగా ప్రశ్నిస్తున్నారు. ఆయనకు సంబంధించిన బ్యాంకు లాకర్లను కూడా తెరిచి తనిఖీ చేయనున్నారు. గతేడాది డిసెంబర్‌లోనూ రవాణా శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్ మూడ్ కిషన్ కేసులో ఏసీబీ సుమారు రూ.100 కోట్లకు పైగా అక్రమాస్తులను గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వాటర్ బోర్డ్ అధికారి కేసులోనూ అదే స్థాయిలో ఆస్తులు బయటపడటం తెలంగాణలో కలకలం రేపుతోంది. ఈ సోదాలపై పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సాయంత్రం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**బెల్డోన సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం**

**చిప్పగిరి, మే, 19,( రిపబ్లిక్ న్యూస్)** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని బెల్డోన సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు, బిల్డోన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ అయ్యా సర్వర్ ఖాన్ మాది కూటమి ప్రభుత్వం అంటే రైతుల పార్టీ అని మీలాగా కల్లి బొల్లి మాటలు మేము చెప్పమని చెబితే చేసి చూపిస్తామని, గత కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులు గురి చేస్తే వైకుంఠం శ్రీరాములు స్థలం ఇప్పించి షాప్ పెట్టించాడని అది మరిచిపోయి మీరు మాట్లాడుతున్నారని మీ ఇంట్లో పెద్దలు మీకు చెప్పి ఉంటారని, వైకుంఠం జ్యోతి, వైకుంఠ ప్రసాద్ పై విమర్శలు చేస్తే సహించేదే లేదని ,మా ఇన్చార్జ్ ఆలూరు నియోజవర్గం ఎంత అభివృద్ధి చేసిందో చూసి మాట్లాడాలని, 250 కోట్లతో అభివృద్ధి చేశారని, అబద్ధపు మాటలు ఎవ్వరూ నమ్మరని వైకుంఠం జ్యోతి



అంటే అభివృద్ధి అని తెలిపారు, మండల కన్వీనర్ కొండ పురుషోత్తం మాట్లాడుతూ సోమవారం వైయస్సార్ పి నాయకులు సర్వర్ ఖాన్ కొంతమంది ప్రెస్ మీట్ పెట్టి కొన్ని ఏవో మాటలు మాట్లాడితే అయిపోతుంది లే అని అనుకున్నారు కానీ మా కూటమి ప్రభుత్వం చిప్పగిరి గ్రామంలో అభివృద్ధిని చూసి అన్నదమ్ముల వలె ఉండాలని సిసి రోడ్లు కావాలని వైకుంఠం జ్యోతిని కలిశారని, కానీ సర్వర్ ఖాన్ భూముల కోసం వచ్చారని ప్రెస్ మీట్ లో సర్వర్ ఖాన్ తెలిపారని, ఏమైనా మీరు ప్రూఫ్ లు ఉంటే రుజువు చేయాలని, 2014 నుండి 2019 వరకు ఇంజనీరింగ్ వర్క్ సబ్సిడీ ఇచ్చిన అగ్రికల్చర్ వర్క్ చాలా సబ్సిడీలు ఇచ్చామని మేము ఏమైనా టిడిపి కండువా కప్పుకొని పని చేయమని చెప్పామా అని, ఇలాంటి కల్లి బొల్లి మాటలు మానుకోవాలని మా వైకుంఠం జ్యోతి నీ విమర్శించే స్థాయి నీది కాదని వైకుంఠం శ్రీరాములు లేకుంటే మీరు వెల్డింగ్ షాప్ నడుపు నడుపుకునే వాళ్లు కాదని, మీ జీవనం కొన సాగేదే అని, కరోనా టైంలో కిట్లు, కాయగూరలు మీరు పంచారు కదా ఎమ్మెల్యే సోదరుడు కాయగూరలు పంచే స్థాయి నీకు ఉంద అని విమర్శించాడు అప్పట్లో మీరు బాధపడ లేదా, మీరు ఏమైనా ఉంటే అభివృద్ధి కోసం మాట్లాడాలని వైకుంఠం జ్యోతిని విమర్శించే స్థాయి సర్వర్ ఖాన్ నీది కాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కొండ చికెన్ పెద్దన్న, కొండ పెద్దన్న, రాము, పాల్గొన్నారు.

# చిప్పగిరిలో జరగాల్సిన శ్రీ విరక్తి మఠం భూముల కౌలు వేలం వాయిదా


**ఈవో కృష్ణయ్య**

**చిప్పగిరి, మే, 19,( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా,వజ్రకరూరు మండలం కోనకొండ్ల గ్రామంలోని శ్రీ విరక్తి మఠానికి చెందిన, కర్నూలు జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న భూములకు సంబంధించి మే 18(సోమవారం) జరగాల్సిన బహిరంగ కౌలు వేలం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.చిప్పగిరి గ్రామం మరియు మండల కేంద్రంలోని శ్రీ విరూపాక్షేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఈ వేలం నిర్వహించాల్సి ఉంది. అయితే కొన్ని పరిపాలనా కారణాల వల్ల ఈ వేలాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మునుపటి షెడ్యూల్ నుండి వాయిదా వేస్తున్నట్లు,పునః షెడ్యూల్ చేసిన కొత్త తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామన్నారు.నంచర్ల, చిప్పగిరి, బెల్డోన, ఏరూరు, కుందనకుర్తి గ్రామాల్లోని సుమారు 8 సర్వే నంబర్లకు చెందిన భూములకు ఈ వేలం జరగాల్సి ఉంది. వేలంలో పాల్గొనదలచిన రైతులు, పాతదారులు ఈ వాయిదా గమనించాలని, కొత్త తేదీ మరియు వేలం నిబంధనల వివరాలను త్వరలోనే దేవస్థానం వద్ద నోటీసు బోర్డు ద్వారా తెలియజేస్తామని ఈవో కృష్ణయ్య వివరించారు.

# మానవత్వం చాటిన మంత్రి సత్య కుమార్

**వ్యాధిగ్రస్తుడికి మంత్రి సిఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల సహాయం**

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, మే 19,(రిపబ్లిక్ న్యూస్):**దీర్ఘకాలిక అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువకుడికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో వైద్య సహాయం కోసం రూ.2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం అప్పరాచెరువు గ్రామానికి చెందిన ఎం. తరుణ్ కుమార్ రెడ్డి గత 12 సంవత్సరాలుగా క్రానిక్ మైలోయిడ్ లుకేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి , ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ దృష్టికి వచ్చినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.





CHIEF MINISTER'S OFFICE
ANDHRA PRADESH
LOC No.201710 ; Dated: 18-05-2026

To
The Director,
Nizam'S Institute Of Medical Sciences
Panjagutta, Hyderabad-500082,
Telangana., TELANGANA.

Sir,

Sub:- CMRF - Sanction of LOC under CMRF to Nizam'S Institute Of Medical Sciences towards treatment of the individual-Reg.

Ref:- Letter from Sri Satya Kumar Yadav, Hon'ble Minister, along with its enclosures.

I am to request you to extend necessary treatment to Sri/Smt M Tharun Kumar Reddy, Apparacheruvu(V)(R), Bathalapalli, Ananthapur from Chief Minister's Relief Fund for which Government assured an amount upto Rs. 2,50,000 (Two Lakh Fifty Thousand Rupees Only)

Necessary action shall be taken for providing treatment to the individual and submit the original bills after completion of the treatment to this office within ninety(90) days after discharge of the patient along with this original letter for reimbursement. After receipt of the original bills, the same will be scrutinized and amount will be released.

Note :- This letter of credit is valid for 30 days from the date of issue.

XXXXXXXX9557

Yours faithfully,
Assistant Secretary, CMRF

ASSISTANT SECRETARY (CMRF)
Chief Minister's Office
Government of Andhra Pradesh
A.P. Secretariat, Velagapudi
Amaravati

Copy to :
Sri M Tharun Kumar Reddy, Mobile: 8978400938.
Sri Satya Kumar Yadav, Hon'ble Minister.

తరుణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని కలిసి తమ కుటుంబ పరిస్థితిని, దీర్ఘకాలిక వైద్య చికిత్స కారణంగా ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. కుటుంబ సభ్యుల వినతిపై మంత్రి వెంటనే స్పందించి, బాధితుడికి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా లేఖ రాయగా, ముఖ్యమంత్రి సహాయ నిధి పరిధిలో లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం రూ.2,50,000 ఆర్థిక సహాయం మంజూరైనట్లు మంత్రి కార్యాలయం వివరించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ కావడంతో బాధిత కుటుంబానికి పెద్ద ఊరట లభించినట్లు పేర్కొంది. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీల ద్వారా వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి కార్యాలయం తెలియజేసింది. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి వైద్య సహాయం అందేలా చొరవ చూపిన మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి తరుణ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినట్లు మంత్రి కార్యాలయం పేర్కొంది.

# పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జక్కంపూడి రాజాపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

**: తెలుగుయువత డిమాండ్**

**జిల్లా ఎస్పీకి వినతిపత్రం.. దళిత పోలీసు అధికారిపై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన నేతలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 19):** ఈ నెల 14న కర్నూలు కలెక్టరేట్ ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నాయకుడు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవికుమార్ డిమాండ్ చేశారు.జక్కంపూడి రాజా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలుగుయువత ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం ఎదుట నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించినట్లు జూటూరు రవికుమార్ తెలిపారు. త్రీటౌన్ సీఐని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడిన జక్కంపూడి రాజాపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరినట్లు చెప్పారు.దళిత పోలీసు అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని ఆయన పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులను బెదిరించడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పామన్నా, క్రాంతి జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ మల్లికార్జున గౌడ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు శివ, ప్రభాకర్, చంద్రశేఖర్, నారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్..

**దళితులను ఓట్ల రాజకీయానికే వాడుకున్నారు: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**

**వైసీపీ హయాంలో దళితులపై దాడులు, భూ ఆక్రమణలు పెరిగాయని విమర్శలు**

**టీడీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందని వ్యాఖ్యలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 19)**
కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి జగన్ రెడ్డి దళిత ద్రోహి అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులను "నా దళితులు" అంటూ నమ్మబలికి కేవలం ఓట్ల రాజకీయాలకే ఉపయోగించుకున్నారని ఆరోపించారు.వైసీపీ పాలనలో 220 మంది దళితుల హత్యలు, 637 మంది దళిత మహిళలపై హత్యాచారాలు, 56,981 మంది దళితులపై దాడులు



జరిగాయని పేర్కొన్నారు. అదేవిధంగా 11 వేల ఎకరాల దళిత భూములను ఆక్రమించారని ఆరోపించారు.
ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి జగన్ రెడ్డి ఓర్వలేక ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అన్నారు.కరోనా సమయంలో మాస్క్ కోరినందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను రాజకీయంగా వేధించి మనోవేదనకు గురిచేశారని ఆరోపించారు. అలాగే డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో అప్పటి వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు పాత్రపై కూడా ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఇలాంటి ఘటనల కారణంగానే ప్రజలు వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వ్యాఖ్యానించారు.

# జగన్ పాలన ఎమర్జెన్సీని తలపించింది

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**దళితులపై దాడులు, ఎస్సీ-ఎస్టీ నిధుల దుర్వినియోగం జరిగిందని ఆరోపణలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 19)**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురైందని, మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలన ఎమర్జెన్సీని తలపించేలా సాగిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు తీవ్ర విమర్శలు చేశారు. నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.వైసీపీ పాలనలో దళితులపై అనేక దాడులు జరిగాయని ఆరోపించిన నాగరాజు, మాస్క్ అడిగిన కారణంగా డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలకు గురిచేసి ఆయన మరణానికి కారణమయ్యారని విమర్శించారు. అలాగే తన డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసిన కేసులో వైసీపీ ఎమ్మెల్సీ అనంత్ బాబుపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పార్టీ అధినేత జగన్, ఇప్పటికీ అతనిని పార్టీలో కొనసాగిస్తూ వెంట తీసుకెళ్తుండటం దురదృష్టకరమన్నారు.



కోడికత్తి ఘటనలో అమాయక దళిత యువకుడిని బలి చేశారని ఆరోపించిన ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో 50 వేలకుపైగా దళితులపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. వేల కోట్ల రూపాయల ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపించారు.దళిత ద్రోహిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని విమర్శించిన నాగరాజు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ పాలన సాగిస్తున్నారని తెలిపారు.

# కర్నూలు జిల్లాలో విస్తృత విజిబుల్ పోలీసింగ్..

**నేర నియంత్రణపై పోలీసుల ఫోకస్ -డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు,**

**అనుమానాస్పద వాహనాల చెకింగ్ మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు : ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 19)**
ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా కర్నూలు జిల్లాలో "విజిబుల్ పోలీసింగ్" కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసులు రాత్రి వేళల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు.నేరాల నియంత్రణలో భాగంగా అనుమానాస్పద వాహనాలను ఆపి తనిఖీలు చేయడంతో పాటు, అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను కూడా సేకరిస్తున్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్‌లలో ఈ విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు.కర్నూలు నగరంలో ఇన్‌చార్జ్ డీఎస్పీ ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో కర్నూల్ వన్‌టౌన్ సీఐ మారుతి





శంకర్, బ్లూ కోల్ట్స్ బృందాలు, క్యూఆర్టీ పోలీసు సిబ్బంది కలిసి విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు.అలాగే రహదారి ప్రమాదాల నివారణ కోసం "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారు. అలసటతో వాహనాలు నడిపే డ్రైవర్లకు విశ్రాంతి తీసుకోవాలని సూచిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.
అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ప్రజల్లో మమేకమై పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలి

**: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ -ఏపీఎస్పీ నుంచి ఏఆర్‌కు మారిన కానిస్టేబుళ్లతో సమావేశం..**

**ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచన**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 19)**
ప్రజల్లో మమేకమై క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంపొందేలా పని చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు.



జిల్లా పోలీసు కార్యాలయంలో ఏపీఎస్పీ నుంచి ఏఆర్‌కు కన్వర్షన్ అయిన కానిస్టేబుళు ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారితో మాట్లాడుతూ, ఏఆర్ విభాగం పోలీసులు వివిధ వీఐపీ బందోబస్తులు, ఉత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కానిస్టేబుళ్లు అందరూ ఏపీఎస్పీ 2003 బ్యాచ్‌కు చెందిన వారని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు మొత్తం 12 మందిని కేటాయించగా, అందులో కర్నూలు జిల్లాకు 9 మందిని నియమించినట్లు వెల్లడించారు. వీరంతా కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ నుంచి కర్నూలు ఏఆర్‌కు వచ్చారని పేర్కొన్నారు. అలాగే నంద్యాల జిల్లాకు ముగ్గురిని కేటాయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఏపీఎస్పీ నుంచి ఏఆర్‌కు మారిన కానిస్టేబుళ్లు ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బుగ్గానపల్లె లో గ్రామదేవతల జాతరకు ముఖ్యఅతిథిగా హాజరైన డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ



**బేతంచెర్ల ప్రతినిధి, మే19 (రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజుబేతంచర్ల మండలంలోని బుగ్గనపల్లె గ్రామంలో శ్రీ సుంకులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా గ్రామ జాతర కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ , గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ ,గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

# బుగ్గానపల్లె లో గ్రామదేవతల జాతరకు ముఖ్యఅతిథిగాహాజరైన మాజీమంత్రి బుగ్గన



**బేతంచెర్ల ప్రతినిధి, మే 19(పబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గని పల్లి గ్రామంలో మంగళవారం సుంకులమ్మ, బొడ్రాయి, నాగుల కట్ట, గ్రామదేవతల జాతర మహోత్సవం జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి. హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాల అందజేశారు. అనంతరం బుగ్గానపల్లె గ్రామ వైసీపీ నాయకుల వారి ఇళ్ల దగ్గరకు వెళ్లి అందర్నీ అపాయంగా పలకరించారు. అలాగే కొలుములపల్లె గ్రామ వైసిపి నాయకులు సునీల్ కుమార్ రెడ్డి, కొమ్మూరు కొటాల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీరాములు శుభకార్యానికి హాజరయ్యారు. మాజీమంత్రి బుగ్గన వెంట ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, కౌన్సిలర్లు ఇబ్రహీం, చింతా నాగిరెడ్డి,మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు రుద్రవరం నారాయణ, మద్రికుంట మురళీధర్ రెడ్డి, బుగ్గన కుమార్ రెడ్డి,బుగ్గానపల్లి, కొలుములపల్లె, కొమ్మూరు కొట్టాల గ్రామ వైసిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# హుసేనాపురం లో బడి పిలుస్తుంది కార్యక్రమం

**5సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరాలి**

**మండలవిద్యాశాఖ అధికారి జి ఓంకార్ యాదవ్**




**ఓర్వకల్లు ప్రతినిధి, మే 19(రిపబ్లిక్ న్యూస్):** మంగళవారం రోజున ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామం నందు బడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని, గ్రామంలో ర్యాలీ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జీ.ఓంకార్ యాదవ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హరిప్రియ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతిప్రియ ,మరియు ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా MEO ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అనగా మధ్యాహ్నం భోజనం పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బ్యాగ్, బెల్ట్, నోటు పుస్తకాలు మొదలగునవి ఉచితంగా అందజేస్తున్నారని తెలియజేయడం జరిగింది.

# ఉల్చాల రైతులకు న్యాయం చేయాలి

**: జిల్లా కలెక్టర్‌కు వినతి**



**కర్నూలు, మే 19(రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు జిల్లా కర్నూలు మండలంలోని ఉల్చాల గ్రామానికి చెందిన పొగాకు రైతులు తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కోరారు. గ్రామంలో వందలాది కుటుంబాలు పొగాకు సాగుపైనే ఆధారపడి జీవిస్తున్నాయని రైతులు పేర్కొన్నారు. ఈ ఏడాది భారీగా పెట్టుబడులు పెట్టి పొగాకు పంటను సాగు చేసినప్పటికీ, పంట విక్రయాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వివరాల ప్రకారం, గ్రామంలోని కొంతమంది రైతులు ఐటీసీ నిబంధనలను ఉల్లంఘించడం వల్ల మొత్తం గ్రామ రైతులపై ప్రభావం పడిందని తెలిపారు. కొద్ది మంది చేసిన తప్పులకు అన్ని పొగాకు రైతులు నష్టపోవడం అన్యాయమని పేర్కొన్నారు. దీంతో నిజాయితీగా సాగు చేసిన రైతులు కూడా తమ పొగాకు ఉత్పత్తిని విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు గ్రామ పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి, నిజమైన రైతులకు పొగాకు అమ్మకాల అనుమతి ఇవ్వాలని కోరారు. అమాయక రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.

# పెద్దపట్ల మంజులకు ప్రతిష్టాత్మక "డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు-2026"

**ఢిల్లీలో ఘనంగా అవార్డు ప్రధానం చేసిన జాతీయ కమిటీ**

**సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులకు మంజుల కృతజ్ఞతలు**




**సంగారెడ్డి.మే 19: (రిపబ్లిక్ న్యూస్)**
సంగారెడ్డి.జిల్లా.జహీరాబాద్ కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త పెద్దపట్ల మంజుల అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక "డా. బి.ఆర్. అంబేద్కర్ జాతీయ స్థాయి అవార్డు-2026" కు ఎంపికయ్యారు. ఆదివారం (మే 17) దేశ రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించిన ఫెడరేషన్ మహాసభల ప్రాంగణంలో జాతీయ అవార్డు కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లౌసియానా రీసెర్చ్ యూనివర్సిటీ మరియు వైష్ణవి జన కళ్యాణ్ ఫౌండేషన్ ప్రతినిధులు, జాతీయ కమిటీ సభ్యులు కలిసి మంజులకు ప్రశంసా పత్రం, మెమొంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

**30 ఏళ్ల సేవా సంప్రదాయం:**
ఈ సందర్భంగా అవార్డు కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, గత 30 సంవత్సరాల క్రితం స్థాపించబడిన లౌసియానా రీసెర్చ్ యూనివర్సిటీ, వైష్ణవి జన కళ్యాణ్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి ఏటా సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక కార్యకర్తలకు, ఉద్యమకారులకు, రచయితలకు మరియు కవులకు ఈ జాతీయ అవార్డును అందించి గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పెద్దపట్ల మంజుల సమాజంలో అణగారిన వర్గాలను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతం చేయడంలో చూపిన చొరవను కొనియాడారు. ముఖ్యంగా బహుజన రాజ్యాధికార ఉద్యమంలో ఆమె పోషించిన క్రియాశీలక పాత్రను, కరోనా కష్టకాలంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, మాస్కులు పంపిణీ చేసి చాటుకున్న మానవత్వాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఆమె మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.

**బాధ్యత మరింత పెరిగింది**
**- పెద్దపట్ల మంజుల:**
అవార్డు గ్రహీత పెద్దపట్ల మంజుల మాట్లాడుతూ, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేద్కర్.గారి పేరిట జాతీయ అవార్డు అందుకోవడం తన జీవితంలో అత్యంత గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డు దక్కేలా తనను ప్రోత్సహించి, ఎంతగానో సహకరించిన సంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బంటు రామకృష్ణ గారికి, కాశపాగ ఇమ్మయ్య గారికి ఆమె హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ జాతీయ పురస్కారం తనపై నమ్మకాన్ని, తన పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత అంకితభావంతో సేవ చేయాలనే బాధ్యతను పెంచిందని ఆమె పేర్కొన్నారు.

# జాబ్ క్యాలెండర్ పై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

**యువతకు జాబులు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది**





**కర్నూలు ప్రతినిధి, మే 19(రిపబ్లిక్ న్యూస్)**
నగరంలోని బిర్లా కాంపౌండ్ లో గల ఎస్.వి.ఆర్ కోచింగ్ సెంటర్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూర్ మరియు ఎస్ వి ఆర్ కోచింగ్ సెంటర్ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ క్యాలెండర్ 2026 పై అవగాహన సదస్సులో ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. అనంతరం జాబ్ క్యాలెండర్ 2026 సంవత్సరం లో భర్తీ చేసే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలు, వాటి సిలబస్, మార్కుల కేటాయింపు కు కావాల్సిన అర్హతలు మొదలైన వివరాలతో కూడిన పుస్తకాన్ని ఎంపీ ఆవిష్కరించి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ జాబ్ క్యాలెండర్ ను ఉగాది పర్వదినాన విడుదల చేశారని తెలిపారు.యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు సకాలంలో నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయడం ద్వారా యువత నిరాశ చెందకుండా ఉద్యోగ వయసు దాటకుండానే ఉద్యోగాలను పొందే అవకాశం కూటమి ప్రభుత్వం కలగజేసింది ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సెట్కూరు సీ.ఈ.ఓ డాక్టర్ వేణుగోపాల్. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ , వెంకటరాముడు, ఎస్ వి ఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి మరియు గణిత అధ్యాపక నిపుణులు వేణుగోపాల్ రెడ్డి మరియు యువతి యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా ఉపాధి పనుల వద్ద ఘనంగా నివాళులు

**సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ**

**కామ్రేడ్ సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న**



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 19(రిపబ్లిక్ న్యూస్)**
మంగళవారం రోజున ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా ఓర్వకల్లు మండలం కొంతలపాడు ఉపాధి పనుల వద్ద సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పటానికి పూలమాలవేసి ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ 1934లో నెల్లూరు జిల్లా అలగాను పాడు గ్రామంలో మొట్టమొదటిసారి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి భూస్వాములకు వ్యతిరేకంగా కూలిపోరాటాలు అంటరానితనానికి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు బడుగు బలహీన వర్గాల కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారని కొనియాడారు అసెంబ్లీలో పార్లమెంటులో వ్యవసాయ కార్మికులు రైతులు బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై గలమెత్తి దేశంలోని అనేక సమస్యలు పరిష్కరించారని అన్నారు ప్రజలే తమ బిడ్డలుగా భావించి భార్య లీలావతమ్మ ని ఒప్పించి పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయించుకుని ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఖాజావలి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# కొమ్మమెర్రి గ్రామంలో చంద్ర మౌళీశ్వర రెడ్డి శ్రీ నల్లవెలి సుంకులమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**ముఖ్యఅతిథిగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 19(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం, డోన్ తాలూకా పరిధిలోని కొమ్మమెర్రి గ్రామంలో చంద్రమౌళీశ్వర రెడ్డి శ్రీ నలవెలి సుంకులమ్మ దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంభోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కమతం బ్రదర్స్ వారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం ఓర్వకల్లు మండలం,గుడుంబాయితాండ గ్రామ నాయకుల ఆహ్వానం మేరకు గ్రామంలో జరుగుతున్న దేవర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, నాయకులు కాటసాని రామభూపాల్ రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ నాయకుల నివాసాలకు వెళ్లి వారి ఆప్యాయతతో పలకరించి, కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలతో మమేకమై కార్యక్రమంలో పాల్గొన్న కాటసాని కి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కార్పొరేటర్ నారాయణరెడ్డి ,అక్కిమి హనుమంత రెడ్డి , పెద్దటేకూరు హనుమంత రెడ్డి ,పాలకొలను రమేష్ ,తిరుమలేష్ గౌడ్, గుడుంబాయ్ తాండ నాయకులు మద్దిలేటి నాయక్, రాజు నాయక్,కాల్వ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగతిరుపాల్ , శంకరప్ప గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 'జలధార - జలహారతి పనుల ప్రభావ అంచనాకు ప్రత్యేక చర్యలు

**భూగర్భ జల మట్టాల పరిశీలనకు అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు -క్షేత్రస్థాయి సిబ్బందికి పీజోమీటర్ల వద్ద ప్రాయోగిక శిక్షణ**

**నంద్యాల బ్యూరో, మే 19 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాలో '100 డేస్ జలధార' మరియు 'జలహారతి' కార్యక్రమాల కింద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్ ఆర్ ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనుల ప్రభావాన్ని శాస్త్రీయంగా అంచనా వేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని భూగర్భ జల శాఖ డిడి హెచ్ఎం రఘురాం తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమీపంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన పీజోమీటర్ల వద్ద క్షేత్రస్థాయి సిబ్బందికి భూగర్భ జల మట్టాలను కొలిచే విధానాలపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భ జల శాఖ అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జలధార - జలహారతి కార్యక్రమాల ద్వారా భూగర్భ జల మట్టాల్లో వచ్చిన మార్పులను సమగ్రంగా అధ్యయనం చేయడానికి పనులు జరిగిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా 'అబ్జర్వేషన్ వెల్స్' ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సాధారణంగా భూగర్భ జలాల శాఖ జిల్లా వ్యాప్తంగా





ఉన్న 109 పీజోమీటర్ల ద్వారా మాత్రమే నీటి మట్టాలను నమోదు చేస్తోందన్నారు. అయితే ఈ పీజోమీటర్లు అన్ని పనుల ప్రాంతాలకు అందుబాటులో లేకపోవడంతో, జలధార - జలహారతి పనులు చేపట్టిన ప్రాంతాల వద్ద ప్రత్యేక అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు చేసి, అక్కడి భూగర్భ జల స్థాయిలను క్రమం తప్పకుండా పరిశీలించి నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ ప్రక్రియ ద్వారా చేపట్టిన పనుల ఫలితాలు, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుదల, భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అబ్జర్వేషన్ వెల్స్ ఏర్పాటు విధానం, వాటర్ లెవెల్స్ కొలిచే పద్ధతులు, డేటా నమోదు విధానం తదితర అంశాలపై డ్వామా క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు ఆత్మకూరు, నంద్యాల డివిజన్ల సిబ్బందికి పీజోమీటర్ వద్ద ప్రాయోగిక శిక్షణ నిర్వహించారు. శిక్షణ ద్వారా ఫీల్డ్ స్థాయిలో ఖచ్చితమైన కొలతలు నమోదు చేసే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యమని భూగర్భ జల శాఖ డిడి తెలిపారు.

# వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ లపైన అనేక దాడులకు పాల్పడ్డారు

**నంద్యాల టీడీపీ అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**



**కల్లూరు ప్రతినిధి, మే 19(రిపబ్లిక్ న్యూస్):**మంగళవారంరోజున పాణ్యం ఎమ్మెల్యే మాట్లాడుతూడాక్టర్ సుధాకర్ మాస్క్ లు అడిగిన పాపానికి .పిచ్చోడి ను చేసి..ఆయన చావుకి కరణం అయ్యారు YCPమాజీ MLC అనంత బాబు.డ్రైవర్ బాడీ నీ డోర్ డెలివరీ ఘటనను దళితులు మరచిపోరు,ఎన్నికల్లో ఓట్లకోసం.రాజకీయ లబ్ధికోసంYCPనేతలు దళితుల పేరుతో రాజకీయాలు చేస్తున్నారు.పెట్రోల్ డీజిల్ పెంపు పై YCP నేతలు ప్రజల్లో నిరసనలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. చంద్రబాబు రాష్ట్రంలో ఇంధన పొదుపు ఉద్యమానికి పిలుపునిచ్చారుకూటమి సర్కారు చేస్తున్న అభివృద్ధిని ప్రజలు స్వాగతిస్తున్నారు అని తెలిపారు,ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి,కల్లూరు మండల నాయకులు వాకటి మాధేష్,నంద్యాల జిల్లా ఇంఎవీజ మెంబర్ దానం తదితరులు పాల్గొన్నారు

# పూడికతీతతో పునర్జీవం పొందుతున్న రామసముద్రం కుంట

**ఉపాధి హామీ పనులతో రైతులకు నీటి భరోసా -గ్రామస్తులు - అధికారుల సమిష్టి కృషితో సాగుకు కొత్త ఊపు**





**నంద్యాల బ్యూరో మే 19 ( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా జూపాడు బంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చిన్న మజర గ్రామం రామసముద్రం. చిన్న గ్రామమే అయినప్పటికీ వ్యవసాయ ఆధారిత జీవన విధానంతో ప్రత్యేక గుర్తింపు పొందింది. గ్రామ పరిసరాల్లో ప్రధానంగా మినుములు, మొక్కజొన్న, కంది, పెసలు వంటి పంటలను రైతులు సాగు చేస్తుంటారు. వ్యవసాయమే గ్రామ ప్రజల జీవనాధారం. అలాంటి గ్రామానికి ఊపిరిలా నిలిచింది "రామసముద్రం కుంట". దాదాపు 12.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కుంట గ్రామానికి ప్రధాన జలవనరుగా ఎన్నో ఏళు ్లగా రైతాంగాన్ని ఆదుకుంటోంది. గ్రామంలోని బావులు, బోర్లు ఈ కుంట నీటిపైనే ఆధారపడి ఉన్నాయి. కుంటలో నీరు సమృద్ధిగా ఉంటే భూగర్భ జలమట్టాలు పెరిగి బావుల్లో, బోర్లలో నీరు నిలకడగా ఉండేది. దీంతో రైతులు పంటలు సాగు చేసి కుటుంబాలను పోషించుకునేవారు. అయితే గత కొంతకాలంగా కుంటలో పూడిక పేరుకుపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయింది. కుంటకు ప్రత్యేకంగా కాలువలు లేకపోవడంతో చుట్టుపక్కల పొలాల్లో పడే వర్షపు నీరే ప్రధాన ఆధారం. కానీ పూడిక కారణంగా వర్షపు నీరు నిలవకపోవడంతో కుంట త్వరగా ఎండిపోతుండేది. ఫలితంగా గ్రామంలోని బావులు, బోర్లలో నీటి మట్టం పడిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కుంట కింద సుమారు 200 నుండి 250 ఎకరాల వరకు వ్యవసాయ భూములు సాగులో ఉన్నాయి. కాలువల సౌకర్యం లేకపోయినా రైతులు మోటార్ల ద్వారా కుంట నీటిని, బావులు మరియు బోర్ల నీటిని ఉపయోగించి సాగు కొనసాగిస్తున్నారు. గ్రామంలోని దాదాపు 150 కుటుంబాలు ప్రత్యక్షంగా ఈ నీటి వనరుపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. రైతుల ఇబ్బందులను గుర్తించిన గ్రామస్థులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పరిస్థితిని పరిశీలించిన అధికారులు గ్రామ ప్రజలతో సమావేశమై శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.3.30 లక్షల వ్యయంతో రామసముద్రం కుంటలో పూడికతీత పనులకు ఆమోదం తెలుపుతూ వెంటనే పనులు ప్రారంభించారు. ఈ వారం నుంచే కుంటలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ 140 నుండి 150 మంది వరకు గ్రామీణ శ్రామికులు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారు. ఒకవైపు గ్రామీణులకు ఉపాధి లభిస్తుండగా, మరోవైపు గ్రామానికి జీవనాడిగా ఉన్న కుంట పునరుద్ధరణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు కేవలం నీటి వనరులు మాత్రమే కావు అవి రైతుల జీవనాధారం. రామసముద్రం కుంట పూడికతీత ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు మళ్లీ నీటి భద్రత కలుగుతుంది. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలకు అవసరమైన శాశ్వత ఆస్తులు సృష్టించడం ప్రభుత్వ లక్ష్యం. ప్రజలు, అధికారులు కలిసి పనిచేస్తే గ్రామాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది"అని తెలిపారు. పూడికతీత పనులు పూర్తయితే మళ్లీ కుంట పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేసుకుని బావులు, బోర్లలో నీరు పెరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. "మళ్లీ పాత రోజుల్లా మా పొలాలు పచ్చగా మారతాయి" అంటూ గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక చిన్న గ్రామంలో ప్రారంభమైన ఈ మార్పు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలైతే గ్రామీణ జీవన విధానంలో ఎంత పెద్ద మార్పు తీసుకురాగలవో చూపిస్తున్న విజయగాథగా నిలుస్తోంది.

# గోపవరంలో అస్సాం రాష్ట్ర వాసి మృతి

**మహానంది, మే 19, (రిపబ్లిక్ న్యూస్)**



మహానంది మండలం గోపవరం గ్రామంలో అస్సాం రాష్ట్రానికి చెందిన బిస్వజిత్ నాథ్ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు అస్సాం రాష్ట్రంలోని పల్లాంగ్ హట్ బజార్ గ్రామానికి చెందిన బిస్వజిత్ నాథ్ గత కొంతకాలం క్రితం గోవాకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వచ్చాడు. మతిస్థిమితం సరిగా లేని ఆయన ఇటీవల నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ గోపవరం గ్రామానికి చేరుకున్నాడు. గ్రామంలోని బలిజ పేట కాలనీ వద్ద మృతి చెందగా గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న మహానంది పోలీసులు గ్రామానికి చేరుకుని మృతి చెందిన బిస్వజిత్ నాథ్ వద్ద ఉన్న ఫోన్ ఆధారంగా ఆయన అస్సాం రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతి చెందిన బిస్వజిత్ నాథ్ తల్లి నందరాని నాథ్, భార్య జయంతి రాయ్ లకు సమాచారం అందించారు. అనంతరం ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు.

# నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.

**నంద్యాలమే 19, (రిపబ్లిక్ న్యూస్):**



ఈ సందర్భంగా జిల్లా అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఆయనకు అధికారులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానం, శాఖల వారీ పరిపాలనా అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్న జాయింట్ కలెక్టర్.

ప్రజలకు పారదర్శక, సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని అధికారులను జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ సూచించారు.

# 578 ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలి

## : కలెక్టర్ రాజకుమారి

**పెండింగ్ సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి : అధికారులకు కలెక్టర్ ఆదేశాలు**

**ప్రజా సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు ఫాలోఅప్ కొనసాగించాలి : జిల్లా కలెక్టర్**



**నంద్యాల బ్యూరో, మే 18 (రిపబ్లిక్ న్యూస్):** ఆళ్లగడ్డ పట్టణంలో ఈ నెల 15వ తేదీన "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమం కింద నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. మంగళవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత శాఖల అధికారులతో ఫిర్యాదుల పరిష్కార ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొత్తం 31 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 578 ఫిర్యాదులు అందగా, వాటి పరిష్కారానికి 93 మంది అధికారులను నియమించినట్లు తెలిపారు. ఇప్పటివరకు కేవలం 34 దరఖాస్తులు మాత్రమే పరిష్కారమైన నేపథ్యంలో, మిగిలిన 544 ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పెన్షన్‌లకు సంబంధించినవి 181, రెవెన్యూ శాఖకు 106, సర్వే విభాగానికి 93, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు 66, పంచాయతీరాజ్‌కు 30, పోలీస్ శాఖకు 10, వ్యవసాయ శాఖకు 10, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 9, జలవనరుల శాఖకు 9, హౌసింగ్‌కు 7, స్కూల్ ఎడ్యుకేషన్‌కు 7 తదితర శాఖలకు సంబంధించి మొత్తం 578 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి, పిటిషనర్లను స్వయంగా కలుసుకుని సమస్యల మూలాలను తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన తర్వాత మాత్రమే దరఖాస్తులను క్లోజ్ చేయాలని, పరిష్కార నివేదికలు స్పష్టంగా మరియు పూర్తి వివరాలతో నమోదు చేయాలని సూచించారు. పెన్షన్ల విషయంలో అర్హత, అనర్హత అంశాలను స్పష్టంగా దరఖాస్తుదారులకు తెలియజేయాలని చెప్పారు. రెవెన్యూ, సర్వే శాఖలకు సంబంధించిన వివాదాల్లో ఇరు వర్గాల వారిని నోటీసులు ఇచ్చి పిలిపించి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాల పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి తక్షణం అనుమతుల కోసం పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, కేవలం స్పందించి వదిలేయకుండా పూర్తిస్థాయిలో పరిష్కారం అయ్యే వరకు ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఆర్డీఓ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమీక్షలు నిర్వహిస్తూ శాఖల పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. రెవెన్యూ, సర్వే, పెన్షన్‌లకు సంబంధించిన సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. జలవనరుల శాఖ పరిధిలోని ట్యాంకుల వద్ద ఆక్రమణల తొలగింపు బాధ్యతను పూర్తిగా రెవెన్యూ శాఖపై మోపడం సరికాదని, భూసరిహద్దులను గుర్తించడం రెవెన్యూ శాఖ బాధ్యత కాగా, ఆక్రమణలను తొలగించడం మరియు భూమిని స్వాధీనం చేసుకోవడం జలవనరుల శాఖ పరిధిలోకే వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే నాలుగు వారాల పాటు ప్రతి వారం వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా సమీక్షలు కొనసాగిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఇకపై శాఖల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి అధికారి పనితీరును వ్యక్తిగతంగా పరిశీలిస్తానని స్పష్టం చేశారు.

# యజ్ఞంలా బడి పిలుస్తోంది

## ప్రభుత్వ బడిలో చేరికలే లక్ష్యంగా అధికారుల బడిబాట



**బండి ఆత్మకూరు, మే 19, (రిపబ్లిక్ న్యూస్):-** పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు అధికారులు బడి పిలుస్తోంది కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు వేరువేరుగా మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు ముమ్మర కసరత్తు సాగిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం తహసిల్దార్ పద్మావతి, మండల స్పెషల్ ఆఫీసర్ ఐసిడిఎస్ పిడి లీలావతి మండలంలోని ఈర్ణ పాడు గ్రామంలో పర్యటించారు. ఆమెతోపాటు వేరువేరు గ్రామాల్లో మండల విద్యాశాఖ అధికారులు వివిధ శాఖల అధికారుల కలిసి పర్యటించి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాల్సిందిగా తల్లిదండ్రులకు విన్నవించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేట్ పాఠశాలల కంటే నాణ్యమైన విద్య అందించడంతోపాటు మెరుగైన సౌకర్యాలు, పోయిన పథకం పండి కార్యక్రమాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే బడికి పంపిస్తున్న పిల్లల తల్లులకు తల్లికి వందనం పథకం కింద ప్రభుత్వం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ క్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి ఈర్నపాడు హై స్కూల్ ను పరిశీలించి స్వయంగా ఆమె చిన్నారులను తన వాహనంలో తీసుకువెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కోవాలి

## - మండల ప్రత్యేక అధికారి లీలావతి దేవి -ఈర్నపాడులో కిషోరీ వికాసం పై ప్రత్యేక అవగాహన

**బండి ఆత్మకూరు, మే 19, (రిపబ్లిక్ న్యూస్):-**
సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఐసిడిఎస్ పిడి బండి ఆత్మకూరు మండల స్పెషల్ ఆఫీసర్ లీలావతి దేవి సూచించారు. మంగళవారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో కిషోరి వికాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో మహిళలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లు, ప్రతి సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోవాలి, వాటి నుంచి ఏవిధంగా రక్షణ పొందాలి అనే అంశాలను క్షుణ్ణంగా వివరించారు.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన కిశోరి వికాసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కౌమార దశలో (11 నుండి 18 సంవత్సరాల వయస్సు) ఉన్న బాలికలను అన్ని రంగాల్లో చైతన్యవంతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమనీ పిడి లీలావతి అన్నారు. ముఖ్యంగా బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కొనేలా చేయడం,మహిళా సాధికారత సాధించడమే ఈ కార్యక్రమం యొక్క పరమావధి అని తెలిపారు. బాలికలు
ఆరోగ్యం, పరిశుభ్రత దృష్టి సారించాలన్నారు. కౌమార దశలో శారీరక మార్పులపై అవగాహన, రుతుక్రమ పరిశుభ్రత నిర్వహణ, లైంగిక విద్య మరియు రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం గురించి తెలియజేశారు. చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం వల్ల




ఎదురయ్యే శారీరక, మానసిక అనర్థాలను ఆమె వివరించారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టడం వల్ల ఆరోగ్యవంతమైన కుటుంబం, పరిపూర్ణమైన సమాజం నిర్మాణం అవుతుందన్నారు. వీటితోపాటు బాలల హక్కులు, లైంగిక వేధింపుల నుండి రక్షణ, పోక్సో చట్టం వంటి రక్షణ చట్టాలపై అవగాహన కల్పించి తమను తాము కాపాడుకునేలా అవగాహన కల్పించారు. అలాగే నేటి ఆధునిక టెక్నాలజీ కాలంలో పెరుగుతున్న సైబర్ మోసాలు, మితిమీరిన సోషల్ మీడియా వినియోగం వల్ల వచ్చే సమస్యలపై చైతన్యపరిచారు. వీటితోపాటు ఆన్లైన్ భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అలాగే బాలికలభవిష్యత్తు కోసం మార్గ నిర్దేశం చేశారు.ఉన్నత విద్య, జీవన నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, ప్రాథమిక ఆర్థిక నిర్వహణ వంటి అంశాలను కూడా నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులతో పాటు, మధ్యలోనే చదువు ఆపేసిన బాలికలను కూడా గుర్తించి వారిలో అవగాహన పెంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది సోమయ్య, సుబూర్ భాష, నాగశేషులు, గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది, మహిళా పోలీసులు, అంగన్వాడీ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవధాన్యాల సాగు పంట పొలాలకు రక్షణ

## - డిపిఎం శ్రీనివాసులు



**బండి ఆత్మకూరు, మే 19, (రిపబ్లిక్ న్యూస్):-** నవధాన్యాల సాగుతో పంట భూములకు రక్షణ ఏర్పడుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని ఈర్నపాడు గ్రామంలో నవధాన్యాల సాగు విధానంపై రైతులకు ప్రదర్శన చేశారు. తొలకరి వర్షాలు కురిసేముందు భూమి ఎండ తీవ్రత ప్రభావం నుంచి రక్షించేందుకు నవధాన్యాల సాగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి రైతు పంట సాగు చేసే ముందు తప్పనిసరిగా నవధాన్యాల సాగు చేపట్టాలని ఏవో పవన్ కుమార్ సూచించారు. వివిధ రకాల విత్తనాలతో భూమిలో సాగు చేయడం వల్ల పచ్చిరొట్టిగా ఉపయోగపడటమే కాకుండా నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూమి సారవంతం అవుతుందని తెలిపారు. తర్వాత మొక్కలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించి తదుపరివేసే పంటలకు అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏవో వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీఎం కలాం, ఏఈఓ లక్ష్మయ్య , వివోఏ శ్రీనివాసరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈశ్వరయ్య, శ్రీకుమార్, లక్ష్మీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు కోట్ల వ్యయంతో గొట్టి మానుకోన వాగు బ్రిడ్జికి భూమి పూజ.

## ప్రభుత్వ విప్పు ఆరవ శ్రీధర్.

**రైల్వే కోడూరు మే 19 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని చిట్వేల్ మండలం సిద్ధారెడ్డిపల్లి (మహారాజపురం ) వద్ద ఉన్న గోటి మానుకోన బ్రిడ్జ్ గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు రాకపోకలు , రవాణా భయానక వాతావరణంలో వాహన రాకపోకలు చేస్తున్న తరుణంలో ఈ యొక్క సమస్యను స్థానికులు రూపానంద రెడ్డి దృష్టికి తీసుకుపోగా విషయం తెలుసుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ శాసనసభ్యులు అరవ శ్రీధర్ సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అకుంఠిత దీక్షతో మంగళవారం ఈ యొక్క బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తిచేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని మంచి మనసుతో ముక్కారూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మనస్ఫూర్తిగా అధికారులను ఆదేశించారు, ఒక ముందు స్థానిక నాయకులు ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్, కూడా చైర్మన్ రెడ్డి లను పుష్పగుచ్ఛములు ఇచ్చి శాలువలు కప్పి



ఘనంగా సత్కరించు జరిగినది,
ఈ సందర్భంగాముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతు ఎన్నో సంవత్సరాలుగా రైల్వే కోడూరు నుండి చిట్వేల్ వెళు ళ మార్గమధ్యంలో గోటిమానుకోన వాగు కు సంబంధించి బ్రిడ్జ్ శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో మరమ్మత్తులు చేయిస్తూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకోవడం జరిగిందని గత కొద్ది నెలల కిందట ఆ బ్రిడ్జిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఈ బ్రిడ్జి నిర్మాణానికి నేడు శ్రీకారం చుట్టి ప్రజల రాకపోకలకు,రవాణాకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ప్రజలకు అండదండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.
ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని అదే కోవలో మన సిద్ధారెడ్డిపల్లి మహారాజపురం వద్ద ఉన్న ఈ బ్రిడ్జ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం నేడు శుభదినంగా భావిస్తూ ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగిందని అంతేకాకుండా బ్రిడ్జి నిర్మాణం చాలా పటిష్టంగా జరిపించాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,గ్రామస్తులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిశోర బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**చౌడేపల్లి ప్రతినిధి మే 19 రిపబ్లిక్ న్యూస్** కిషోర్ బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధా అన్నారు మంగళవారం మండలంలోని ఆమీని గుంట స్వర్ణ గ్రామ పరిధిలోని కిశోర బాలికలకు అంగన్వాడి కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా చట్టాలపై అవగాహన కల్పించారు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు ఫోక్సో సమాచార హక్కు చట్టాలపై అవగాహన కల్పించారు అదేవిధంగా సమాజంలో కిషోర్ బాలికల పాత్రను వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కమలమ్మ కేంద్రం పరిధిలోని కిశోర బాలికలు పాల్గొన్నారు.

# 37.27 కోట్ల రూపాయల వ్యయంతో సోలార్ విద్యుత్ :కూడా చైర్మన్.





**కోడూరు మే 19 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలం బి కమ్మపల్లి పంచాయతీ లోని దళితవాడలో మంగళవారం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా లబ్ధి పొందిన విద్యుత్ వినియోగదారులకు సంబంధించి ఏపీఎస్పీడీసీఎల్ అధికారుల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ కార్యక్రమాం నిర్వహించడం జరిగినది,ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ జనసేన పార్టీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ హాజరవడం జరిగింది. ఇరువురిని సోలార్ విద్యుత్ అధికారులు పూల బోకే ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ అధికారులతో కలిసి ఈ యొక్క పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులకు ఏ విధమైనటువంటి లాభదాయకం ఉంటుందని వివరాలను ప్రజలకు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అనేది పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని సోలార్ విద్యుత్ అనేది భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగపడుతుందని ఎంతో ముందస్తు ఆలోచనతో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆచరణలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సోలార్ విద్యుత్ ప్లాంటేషన్ జరగడం చాలా శుభసూచికంగా భావిస్తూ మన రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూడా సోలార్ విద్యుత్ ప్లాంటేషన్ అనేది చాలా అవసరం అని రానున్న భవిష్యత్ తరాలకు మనం విద్యుత్ ఆదా చేసి వారికి అందజేయడం చాలా అవసరం అని తెలియజేస్తూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో 3328 వేల గృహాలకు 37.27 కోట్ల రూపాయల వ్యయంతో సోలార్ ప్లాంటేషన్ అందుబాటులోకి రావడం జరిగిందని మిగతా విద్యుత్ వినియోగదారులు కూడా సబ్సిడీతో కూడిన ఈ సోలార్ ప్లాంటేషన్ ప్రక్రియను వినియోగించుకొని విద్యుత్తును ఆదా చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రారంభించడం జరిగినది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ ప్లాంటేషన్ విధానం చాలా గొప్ప ఆలోచనగా భావిస్తూ ఇటువంటి వినూత్నమైనటువంటి పథకాన్ని ప్రజల ముందుకు తీసుకు వచ్చినటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఈ సూర్య ఘర్ యోజన పథకం అనేది చాలా ఉపయోగపడుతుందని విద్యుత్ గృహ వినియోగదారులు తమకు అవసరమైన మేర వినియోగించుకొని మిగిలిన సౌర విద్యుత్తు విద్యుత్ శాఖ కొనుగోలు చేసి ఎంతైతే కొనుగోలు చేసిందో అంత మొత్తాన్ని వినియోగదారుల బ్యాంక్ అకౌంట్ ఖాతాలో జమ చేస్తుందని తద్వారా విద్యుత్ ఆదా చేయడం సులభతరం అవుతుందనిఅన్నారు ఈ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభను అలంకరించిన వారిలో ఎమ్మెల్యే, కూడా చైర్మన్ తో పాటు సామాజిక కార్యకర్త వేమన సుబ్రహ్మణ్యం నాయుడు,ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమల్లో 30 పోలీస్ యాక్ట్

## మండల ప్రజలకు హెచ్చరిక.- ఎస్సై మహేష్ నాయుడు.

**రైల్వే కోడూరు మే 19 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలంలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నదని ప్రజలు మండలంలో జాగ్రత్తగా మసులుకోవాలని మంగళవారం సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు విలేకరులకు తెలియజేశారు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగినది అన్నారు, పోలీసులు అనుమతి లేకుండా మండలంలో ఎక్కడ గాని సభలు సమావేశాలు ర్యాలీలు నిరసనలు ధర్నాలు చేయడం చట్టరీత్యా నేరం అని ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్ఐ మహేష్ నాయుడు హెచ్చరిక జారీ చేయడం అయినది అతిక్రమించి ఎవరైనా ఎక్కడైనా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ప్రజలు ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ముందస్తు అనుమతి తీసుకుని చట్టబద్ధంగా నడుచుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు.



# ఫోన్లో మునిగిపోయి రోగులను పట్టించుకోని ఉద్యోగి

**జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపి సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల నిర్లక్ష్యం**

**ఆసుపత్రి సూపరింటెంట్ వీరిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నాం**






**ఆందోల్ పతినిధి మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ నియోజకవర్గం కేంద్రమైన జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలలో ఒకసారైనా జిల్లా వైద్య అధికారులు తనిఖీలు చేస్తున్నప్పటికీ చట్టపరమైన చర్యలు తీసుకున్నప్పటికీ ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా విధులు నిర్వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ నిత్యం జోగిపేట మీదుగానే ఆయన అనేక కార్యక్రమాలకు వెళుతూ ఉంటారు ఆసుపత్రి సూపరింటెంట్ నిత్యం పర్యవేక్షణలో ఉండి ఏక్కడ లోటుపాట్లు జరగకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న



సిబ్బంది మంత్రిగారి మాటలను సూపరింటెంట్ మాటలను పట్టించుకోకుండా వచ్చినటువంటి పేషెంట్లకు సరైన టైంలో మందులు ఇవ్వకుండా చేతిలో ఉన్న మొబైల్ చూసుకుంటూ వచ్చినటువంటి రోగులను గంటల తరబడి నిలబెడుతున్న వైనం ఎందుకు ఇలా జరుగుతుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎవరికైనా అడుగుతే మీరేం చేసుకుంటారో చేసుకోండి మేము ఇలానే విధులు నిర్వహిస్తాం అని చెప్తా ఉన్నారు ఆరోగ్యశాఖ మంత్రి మినిస్టర్ గా ఉన్న కానిస్టెన్సీలోనే ఇంత భయంకరమైన పరిస్థితులు ఎదురవుతుంటే రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ దావకానాల పరిస్థితి ఎలా ఉందో ఒకసారి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని తొలగించి రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ప్రజలు కోరుకుంటున్నారు

# మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవ

**సచివాలయ భవనాల నిర్మాణం కోసం రూ.9.61 కోట్లు మంజూరు**

**ప్రత్యేక జీవో విడుదల**



**అనంతపురం / ఉరవకొండ, మే 19,(రిపబ్లిక్ న్యూస్ ):**

ఉరవకొండ నియోజకవర్గంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక చొరవతో అసంపూర్తిగా ఉన్న సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకోసం రూ.9.61 కోట్ల రూపాయల మంజూరు చేస్తూ మంగళవారం ప్రత్యేక జీవో విడుదల చేశారు. పురపాలక, గ్రామీణాభివృద్ధి శాఖ, అనంతపురము జిల్లా పురపాలక భవనాల గ్రాంటు 2026-27 కింద 40 గ్రామ సచివాలయం భవనాలను పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు ప్రత్యేక జీవో విడుదల చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే (ఎఫ్ఎసి) ఉత్తర్వులను జారీ చేశారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో పీఆర్-బిల్డింగ్స్ గ్రాంట్ కింద ఊరవకొండ నియోజకవర్గంలో రూ.25.90 కోట్ల అంచనా వ్యయంతో అసంపూర్తిగా ఉన్న 153 ప్రభుత్వ భవనాలను పూర్తి చేయడానికి మంజూరు కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించి సచివాలయాల భవనాల నిర్మాణం కోసం నిధులను విడుదల చేయాలని కోరారు.ఇందులో ఉరవకొండ మండలానికి 2 కోట్ల 43 లక్షలు, బెలుగుప్ప మండలానికి 1 కోటి 49 లక్షలు, కూడేరు మండలానికి 89 లక్షలు, విడపనకల్లు మండలానికి 3 కోట్ల 10 లక్షలు, వజ్రకరూరు మండలానికి 1 కోటి 70 లక్షలు మొత్తం కలిపి రూ.9.61 కోట్ల నిధులను విడుదల చేయడం జరిగింది. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి సారించడం వల్ల ఉరవకొండ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న సచివాలయాల భవనాల నిర్మాణం వేగవంతంగా కొనసాగనుంది.

# జోరుగా ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్

**17 మంది అరెస్ట్ .. రూ.1.34 లక్షల నగదు స్వాధీనం**



**అనంతపురం / బొమ్మనహాళ్ క్రైమ్, మే 19,(రిపబ్లిక్ న్యూస్):**అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూరులో నిర్వహిస్తున్న క్రికెట్ బెట్టింగ్ స్థావరంపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి 17 మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1.34 లక్షల నగదు, 17 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ పర్యవేక్షణలో బొమ్మనహాళ్ పోలీసులు ఈ దాడులు చేపట్టారు.పోలీసుల వివరాల మేరకు దర్గా హొన్నూరు గ్రామంలోని దర్గా సమీపంలో కొందరు యువకులు ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై భారీగా నగదు బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో బొమ్మనహాళ్ ఎస్ఐ బి. నబీ రసూల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బెట్టింగ్‌కు పాల్పడుతున్న 17 మంది యువకులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.1,34,000 నగదు, 17 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ బెట్టింగ్ పెరుగుతోందని, ఇటువంటి కార్యకలాపాలకు యువకులు దూరంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

# రష్యా చమురుపై అమెరికా తాత్కాలిక ఊరట...

## భారత్‌కు ప్రయోజనమేనా?

**మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేస్తున్న వేళ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా అధికంగా చమురు దిగుమతులపై ఆధారపడిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పిస్తూ ఓ తాజా లైసెన్స్‌ను జారీ చేసింది. ఆంక్షల కారణంగా సముద్రంలో చిక్కుకుపోయిన రష్యా ముడి చమురు కార్గోలను స్వీకరించేందుకు 30 రోజుల పాటు అనుమతి ఇచ్చింది. హర్మూజ్ జలసంధి వద్ద నెలకొన్న ఆందోళనలతో ముడి చమురు ధరలు అధిక స్థాయిలో ఉన్న ప్రస్తుత తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా అనుమతి దేనికి?**

యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ఈ తాత్కాలిక లైసెన్స్, ఇప్పటికే నౌకల్లో లోడ్ చేసి సముద్ర మార్గంలో ఉన్న రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను అందుకునేందుకు మాత్రమే వర్తిస్తుంది. దీని ద్వారా కొత్తగా రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకోవడానికి గానీ, కొత్త వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి గానీ అవకాశం లేదు. ఇంధన కొరతతో ఇబ్బంది పడుతున్న దేశాలకు మద్దతుగా, సరఫరాలో అంతరాయాలను నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ తన 'ఎక్స్' ఖాతాలో తెలిపారు. భౌతిక



క్రూడ్ మార్కెట్‌ను స్థిరీకరించడం, ఇంధన అవసరాలు అధికంగా ఉన్న దేశాలకు చమురు చేరేలా చూడటం కూడా ఈ లైసెన్స్ ఉద్దేశమని ఆయన వివరించారు.

**భారత్‌కు ఎలా ప్రయోజనం?**

అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం భారత్‌కు ఎంతో కీలకమైంది. తన మొత్తం చమురు అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపై ఆధారపడే భారత్, ప్రపంచ ఇంధన సరఫరా గొలుసులో ఏ చిన్న మార్పు జరిగినా తీవ్రంగా ప్రభావితమవుతుంది. గత ఏడాది కాలంగా భారత్ రష్యా నుంచి రాయితీ ధరలకు భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. ఈ ఏడాది మార్చి నాటికి రష్యా నుంచి భారత్ దిగుమతులు రోజుకు 2.25 మిలియన్ బ్యారెళ్ల రికార్డు స్థాయికి చేరాయి. తాజా లైసెన్స్ వల్ల, సముద్రంలో చిక్కుకున్న రష్యా చమురు కార్గోలను అమెరికా ద్వితీయ స్థాయి ఆంక్షల భయం లేకుండా భారత రిఫైనరీలు స్వీకరించవచ్చు. ఇది రిఫైనరీలకు స్వల్పకాలికంగా ఊరటనిచ్చే అంశం.

**భారత్ స్పష్టమైన వైఖరి**

అమెరికా తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో తమ వైఖరి స్పష్టంగా ఉందని భారత్ తేల్చిచెప్పింది. అమెరికా మినహాయింపులతో సంబంధం లేకుండా వాణిజ్య ప్రయోజనాల ఆధారంగానే తమ నిర్ణయాలు ఉంటాయని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ అన్నారు. "అమెరికా మినహాయింపులకు ముందు, మినహాయింపుల సమయంలో, ఇప్పుడు కూడా మేము రష్యా నుంచి కొనుగోలు చేస్తూనే ఉన్నాం. వాణిజ్యపరంగా మాకు ఏది లాభదాయకమో దానికే ప్రాధాన్యం ఇస్తాం" అని ఆమె మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. దేశంలో ముడి చమురు కొరత ఏమీ లేదని, మినహాయింపులున్నా లేకపోయినా సరఫరాలపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆమె భరోసా ఇచ్చారు. కాగా, 2026లో అమెరికా ఇలాంటి తాత్కాలిక లైసెన్స్‌ను జారీ చేయడం ఇది మూడోసారి. గతంలో మార్చి నెలలో జనరల్ లైసెన్సులు 133, 134 కింద తొలుత భారత్‌కు, ఆ తర్వాత ఇతర దేశాలకు కూడా వెసులుబాటు కల్పించింది. 10కి పైగా అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగానే వాషింగ్టన్ మరోసారి ఈ తాత్కాలిక పొడిగింపునకు అంగీకరించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# కార్మికుల సమ్మెకు మాల మహానాడు సంఘీభావం

**బాబా జలప్రసాద పథకాన్ని కాపాడాలని డిమాండ్**

**బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని హెచ్చరిక**




**శ్రీ సత్యసాయి,కొత్తచెరువు, మే 19,(రిపబ్లిక్ న్యూస్):**శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో కొనసాగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయి వాటర్‌వర్క్స్ కార్మికుల నిరవధిక సమ్మెకు జిల్లా మాల మహానాడు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు మాల మనోహర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మరియు డీవీఎంసీ సభ్యులు ఎస్. రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గొల్లపల్లి నాగేంద్ర కార్మికుల డిమాండ్లకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎం.ఎన్. మూర్తి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా కరువుతో తీవ్రంగా నష్టపోయిన సమయంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సత్యసాయి వాటర్‌వర్క్స్ పథకాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా జిల్లాలో దాదాపు 56 మంచినీటి నిల్వ ట్యాంకులను నిర్మించి, వాటి నిర్వహణ బాధ్యతలను 1994 నవంబర్ 23న ప్రభుత్వానికి అప్పగిస్తూ ప్రజలకు అంకితం చేశారని తెలిపారు.ఈ స్కీములో సుమారు 600 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారికి ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి సకాలంలో వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత ఉందన్నారు. అయితే గత ప్రభుత్వాలు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.అలాగే ఈ స్కీమును జడ్పీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాలను కార్మికులు వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. అలా చేస్తే భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశయాలకు భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు.సత్యసాయి బాబా వాటర్ స్కీమును యథాతథంగా కొనసాగిస్తూ ప్రభుత్వం ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించాలని, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే కార్మికులతో కలిసి మాల మహానాడు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఏపీలో పాస్టర్ అభినయ్ దర్శన్ పై కత్తులతో దాడి..

**దాడి వెనుక కుట్ర ఉందన్న అభినయ్**



**పాడేరు మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఏపీలో ఇటీవల 'భరోసా' పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించిన పాస్టర్ అభినయ్ దర్శన్ పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలం నీరుతోటపాలెం సమీపంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది.పాస్టర్ అభినయ్ దర్శన్ తన అనుచరులతో కలిసి కారులో వెళుతుండగా ముసుగులు ధరించిన కొందరు దుండగులు ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. మొదట కారుపై కోడిగుడ్లు విసిరి అడ్డుకున్న దుండగులు, ఆ తర్వాత 'రాజకీయ పార్టీ పేరుతో మత ప్రచారం చేస్తావా?' అంటూ ఆయుధాలు, కత్తులతో పాస్టర్‌తో పాటు మరో ముగ్గురిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన పాస్టర్ రోడ్డు పక్కన పడిపోగా, గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి ఆయనను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతున్న సమయంలో అభినయ్ దర్శన్ మీడియా ముందు పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఘటన తరహాలోనే తనను కూడా పూర్తిగా అంతమొందించడానికే ఈ పక్కా స్కెచ్ వేశారని ఆరోపించారు. ఈ దాడి వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. స్థానిక పోలీసుల విచారణపై తనకు అస్సలు నమ్మకం లేదని స్పష్టం చేశారు. పోలీసులు ఈ కేసులో 'డబుల్ గేమ్' ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరిగిన దాడిని తప్పుదోవ పట్టిస్తూ.. తనపై తానే దాడి చేయించుకున్నట్లు చూపేందుకు తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. సమాజంలో పాస్టర్లు అందరూ దొంగలే అనే తరహాలో ఒక తప్పుడు చిత్రీకరణ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు




**మే 19( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏపీ దేవాదాయ శాఖ సస్పెండెడ్ అసిస్టెంట్ కమిషనర్ కే. శాంతికి ఏసీబీ ప్రత్యేక కోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను కోర్టు జూన్ 2 వరకు పొడిగించింది. జైలు నుంచి బయటకు వచ్చేందుకు శాంతి రెండు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ.. కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని, ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందన్న ఏసీబీ న్యాయవాదుల వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం ఆమె బెయిల్‌ను తిరస్కరించింది.
గతంలో జరిగిన ఏసీబీ దాడుల్లో, నిబంధనలకు విరుద్ధంగా సంపాదించిన కోట్లాది రూపాయల విలువైన బినామీ ఆస్తులు, భూముల పత్రాలు, నగదును స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా రిమాండ్ పొడిగింపుతో ఆమె జైలులోనే మరికొన్ని రోజులు గడపక తప్పడం లేదు. ప్రస్తుతం ఆమె విజయవాడ జిల్లా జైల్లో ఉన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 'స్వచ్ఛత' మాయమా..?

## ఫీడ్‌బ్యాక్‌ల గారడీతో ర్యాంకుల వేట..
## కర్నూలు వాస్తవాలు బలి!
## ఓటీపీలు, టార్గెట్లు, సానుకూల సమాధానాలే లక్ష్యం
## -మురుగు కాలువల మధ్య 'స్వచ్ఛ నగరం' ప్రచారం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 19)**
కర్నూలు నగర పారిశుద్ధ్య పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నా, వాటిని మెరుగుపరచడం కంటే "స్వచ్ఛ సర్వేక్షణ్2026"లో మంచి ర్యాంకులు సాధించడంపైనే మున్సిపల్ యంత్రాంగం దృష్టి పెట్టిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలో మురికి కాలువలు, చెత్త కుప్పలు, దుర్వాసనతో నిండిన ప్రజా మరుగుదొడ్లు, ట్రాఫిక్ సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా.. అధికార యంత్రాంగం మాత్రం "సిటిజన్ ఫీడ్‌బ్యాక్" పేరుతో సానుకూల మార్కులు కొల్లగొట్టే ప్రయత్నాల్లో నిమగ్నమైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### స్వచ్ఛ సర్వేక్షణ్ ఉద్దేశ్యం పక్కదారి పట్టిందా..?

కేంద్ర గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతి ఏడాది నిర్వహించే "స్వచ్ఛ సర్వేక్షణ్"లో నగరాల పారిశుద్ధ్య స్థాయిని అంచనా వేస్తారు. ఇందులో ప్రజల అభిప్రాయాలకు కీలక ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా 2026 సర్వేలో "సిటిజన్ వాయిస్" విభాగానికి అధిక మార్కులు కేటాయించడంతో, ప్రజల ఫీడ్‌బ్యాక్ ర్యాంకులను ప్రభావితం చేసే ప్రధాన అంశంగా మారింది.
అయితే కర్నూలులో ఈ ప్రక్రియ స్వచ్ఛంద ప్రజాభిప్రాయ సేకరణలా కాకుండా, అధికారుల ఒత్తిళ్లతో నడిచే "టార్గెట్ మిషన్"గా మారిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### ఆర్పీలపై ఒత్తిడి.. ఓటీపీలతో ఫీడ్‌బ్యాక్ పూర్తి

పొదుపు సంఘాల ఆర్పీలకు ఒక్కొక్కరికి 200 నుంచి 300 ఫీడ్‌బ్యాక్‌లు పూర్తి చేయాలంటూ మున్సిపల్ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకోవడం బదులు, మహిళల ఫోన్ నంబర్ల జాబితాలు తీసుకుని వారికి కాల్ చేసి ఓటీపీలు తెప్పించుకుని, 13 ప్రశ్నలకు "అన్నీ బాగున్నాయి" అంటూ సానుకూల సమాధానాలు నమోదు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దీంతో ప్రజల అసలు సమస్యలు కేంద్రానికి చేరకుండా పోతున్నాయని సామాజిక సంఘాలు మండిపడుతున్నాయి.

### ప్రశ్నల్లో స్వచ్ఛత.. నేలమీద మురికి వాస్తవం

సర్వేలో అడిగే ప్రశ్నలకు, నగరంలో కనిపిస్తున్న పరిస్థితులకు పూర్తి విరుద్ధ దృశ్యాలు కనిపిస్తున్నాయి.
"ఇంటి వద్దకు ప్రతిరోజూ చెత్త వాహనం వస్తుందా?" అని ప్రశ్నిస్తుంటే, అనేక వార్డుల్లో చెత్త వాహనాలే కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు.
"తడిపొడి చెత్త వేరు చేస్తున్నారా?" అని అడుగుతుంటే, పారిశుద్ధ్య సిబ్బంది మొత్తం చెత్తను ఒకేచోట వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.
తుంగభద్ర, హంద్రీ నదుల్లో చెత్త లేదని ఫీడ్‌బ్యాక్ సేకరిస్తుండగా, వాస్తవానికి నదులు మురుగుతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి.
ప్రజామరుగుదొడ్లు నీటి సౌకర్యం లేక దుర్భరంగా మారినప్పటికీ, వాటిని "సంతృప్తికరంగా ఉన్నాయి" అని చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### తప్పుడు గణాంకాలకు పెనాల్టీల భయం

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సమర్పించిన వివరాలను కేంద్ర ప్రభుత్వం నియమించిన థర్డ్ పార్టీ బృందాలు ఆకస్మికంగా పరిశీలిస్తాయి. అధికారుల నివేదికలు, క్షేత్రస్థాయి వాస్తవాల మధ్య వ్యత్యాసం తేలితే భారీగా మార్కులు కోతపడి, పెనాల్టీలు విధించే అవకాశం ఉంటుంది.
అధికారులు అడ్డదారుల్లో ర్యాంకులు తెచ్చే ప్రయత్నం చేస్తే, చివరికి అదే నగరానికి నష్టంగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ర్యాంకుల్లో పతనం.. నిధులకు గండి

ఒకప్పుడు పారిశుద్ధ్యంలో రాష్ట్రంలోనే గుర్తింపు పొందిన కర్నూలు నగరం గత కొన్నేళ్లుగా వెనుకబడుతోంది.
2020లో 17వ ర్యాంకు సాధించిన నగరం, 2023 నాటికి 115వ స్థానానికి పడిపోయినట్లు సమాచారం. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల ఆధారంగానే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో, ర్యాంకు పడిపోవడం వల్ల కోట్లాది రూపాయల నిధులు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది.
ఈ నిధులు లభించి ఉంటే డ్రైనేజీల ఆధునీకరణ, చెత్త వాహనాల కొనుగోలు, పారిశుద్ధ్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్యమయ్యేదని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు.

### పారిశుద్ధ్య లోపంతో ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో

నగరంలోని అనేక కాలనీలు మురుగునీటి సమస్యలతో సతమతమవుతున్నాయి. చెత్త పేరుకుపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల దోమల బెడద పెరిగి ప్రజలు వైరల్ జ్వరాలు, డెంగ్యూ, చర్మవ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కేవలం ఫీడ్‌బ్యాక్‌లతో ర్యాంకులు తెచ్చుకోవడం కాదు.. నేలమీద పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే చర్యలే కర్నూలు నగరానికి నిజమైన గుర్తింపు తెస్తాయని ప్రజా సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.
"ర్యాంకుల కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యం"సమస్యలు దాచిపెట్టడం కాదు.. పరిష్కరించడమే అసలు స్వచ్ఛత అని ప్రజల డిమాండ్








# రిటైర్డ్ ఉద్యోగులే లక్ష్యంగా సైబర్ నేరాలు జరిగే అవకాశం
## స్వీయ నియంత్రణ ఉండాలని పలు సూచనలు

### నంద్యాలలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో 'సైబర్ క్రైమ్ అవగాహన
### - ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి






**నంద్యాల క్రైం, మే 19, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్రప్రదేశ్, నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం "సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు"ఘనంగా నిర్వహించబడింది. విశ్రాంతి ఉద్యోగులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండడమే ధ్యేయంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సుకు సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా తమ అమూల్యమైన సలహాలను సందేశాలను సైబర్ క్రైమ్ గురించి మాట్లాడడం జరిగినది. ఈ సైబర్ క్రైమ్ గురించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ
కంప్యూటర్ ,ఇంటర్నెట్ లేదా మొబైల్ ఫోన్లో ద్వారా వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం ఆర్థికంగా మోసం చేయడము లేదా
భద్రతకు ముప్పు కలిగించే చట్టవిరుద్ధమైన కార్యకలాపలపై నిఘా ఉంచి వ్యక్తిగత ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం చేయడం ఈ సమాజానికి నష్టం కలిగిస్తాయి మరి ముఖ్యంగా బ్యాంక్ అధికారులు లేదా పోలీసుల పేరుతో ఫోన్ చేసి ఓటిపి చెప్పాలని భయపెట్టి డబ్బులు కాజేయడం బ్యాంకు లేదా ఇతర ప్రసిద్ధ సంస్థల పేరిట నకిలీ మెసేజ్లు లింకులు పంపి వినియోగదారుల పేర్లు పాస్వర్డు క్రెడిట్ కార్డుల వివరాలు దొంగిలించడం
సైబర్ వేధింపులు సోషల్ మీడియా ద్వారా వ్యక్తులను ముఖ్యంగా మహిళలను భయభ్రాంతులకు గురిచేసి వేధించడం ఒక సంస్థ లేక వ్యక్తి అనుమతి లేకుండా వారి కంప్యూటర్ సిస్టమును హాక్ చేసి రహస్య సమాచారాన్ని దొంగిలించడం పై వాటి ద్వారా పదవి విరమణ చేసిన ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి ఆర్థిక దోపిడీ చేయడము సైబర్ నేరగాలకు పరిపాటైనది కావున విశ్రాంతి ఉద్యోగులు ఇప్పుడు చెప్పిన విషయాలను అవగాహన చేసుకుని మీ యొక్క సెల్ ఫోన్లను ఎటువంటి పరిస్థితుల్లో అజాగ్రత్తగా వాడకుండా సరైన పద్ధతిలో వాడుకోవడం నేర్చుకుంటేనే మీ యొక్క బ్యాంకు ఖాతాల నుండి ఆర్థికంగా దెబ్బతినకుండా ఉండడానికి సహాయపడుతుందని అందరికీ తమ అమూల్యమైన సందేశాన్ని ఇవ్వడం జరిగినది. ఈ సైబర్ క్రైమ్ సమావేశము నందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల జిల్లా శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల లింగస్వామి తనదైన శైలిలో మాట్లాడుతూ ప్రస్తుతము సైబర్ క్రైమ్ అనేటువంటి వ్యవస్థీకృత నేరాలతో సైబర్ నేరగాళ్లు, ముఖ్యంగా విశ్రాంతి ఉద్యోగుల పైన, ఉద్యోగాలు చేస్తున్న వారి పైన , అమాయకులైన మహిళలపై నేర బూచి చూపుతూ వారి వ్యక్తిగత ఆర్థిక లావాదేవీలను అమాంతము కొల్లగొట్టడం మొదలగు వాటిపై తగు జాగరుకతతో మన ఫోన్లను సరైన పద్ధతులు వాడుకోవలసిందిగా విన్నవించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటరామయ్య జిల్లా అధ్యక్షులు కే రామసుబ్బయ్య , అసోసియేట్ ప్రెసిడెంట్ గఫార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ వీ.కే మల్లారెడ్డి, ట్రెజరర్ ఎస్. ఖాసింవలి, వైస్ ప్రెసిడెంట్ డీ కయ్య, జాయింట్ సెక్రెటరీ వెంకటేశ్వరరాజు, గౌరవ పెన్షనర్ల సంఘ సభ్యులు ఈ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సులో పాలుపంచుకొని అభినందనలు తెలపడం జరిగినది.

# యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి
## సెట్కూరు సీఈఓ డాక్టర్ కే.వేణుగోపాల్.




**నంద్యాల బ్యూరో, మే 19 (రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో యువతలో మాదక ద్రవ్యాల దుష్పరిణామాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యకరమైన జీవన విధానంపై చైతన్యం పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించడమైనది .ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత మాదక ద్రవ్యాల మాయాజాలానికి లోనవుతూ తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అలవాటు ప్రారంభంలో సరదాగా కనిపించినప్పటికీ, తర్వాత అది వ్యక్తి ఆరోగ్యం, మానసిక స్థితి, కుటుంబ జీవితం మరియు సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. యువత తమ లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.అలాగే విద్యార్థులు సమయపాలన, క్రమశిక్షణ మరియు సానుకూల ఆలోచనలతో ముందుకు సాగితే జీవితంలో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలరని పేర్కొన్నారు. సోషల్ మీడియా మరియు చెడు స్నేహాల ప్రభావానికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటించాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల నేరాల సంఖ్య పెరగడం, కుటుంబ సంబంధాలు దెబ్బతినడం మరియు సమాజంలో అస్థిరత ఏర్పడుతుందని వివరించారు.కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలపై వివరంగా అవగాహన కల్పించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ కల్పనాధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ యువత తమ శక్తి సామర్థ్యాలను సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టి ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లు, మాదక ద్రవ్యాలు జీవితాన్ని నాశనం చేస్తాయని, కష్టపడి పనిచేసే వారికే విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి పథకాలను వినియోగించుకొని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులు మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించి సమాజంలో అవగాహన పెంపొందించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com